నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
22 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

**వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకు సమన్యాయం**

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదంతో రుజువైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు వర్గీకరణ ద్వారా ఎస్సీలలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాలను వెల్లడించారు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా వర్గీకరణ సాధించుకోవడంతో పాటు ఎస్సీలలోని 59 కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ ఏర్పాటు చేయటం హర్షించదగిన విషయం అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులు శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఈ వర్గీకరణను ఆమోదించటం శుభ పరిణామం అన్నారు చరిత్రలో ఈ పేజీ సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందన్నారు కూటమి ప్రభుత్వం దశల వారీగా పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు దానిలో భాగంగా మే నెల చివర్లో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బహుమతి అందించ నున్నారని చెప్పారు ఇప్పటికే మూడు గ్యాస్ సిలిండర్లు పథకం అమలు జరుగుతుందని గుర్తు చేశారు రానున్న రోజుల్లో రైతులకు 20,000 అందజేయనున్నారని వెల్లడించారు సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు జరుగుతాయి అని **మిగతా 3వ పేజీలో**



## ఎస్సీల అభ్యున్నతి కోసం స్వయం ఉపాధి పథకాల అమలు

**ఎస్సీ కార్పొరేషన్కు రూ.341 కోట్ల మంజూరు**

**యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎస్సీల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలు అమలు చేయడం జరుగుతుందని , ఎస్సీ కార్పొరేషన్ కు రూ. 341 కోట్లు మంజూరు చేయడం జరిగిందని , ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను సిద్దం చేయడం జరిగిందని రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ **మిగతా 3వ పేజీలో**



## జిఎంసి ఇంచార్జి మేయర్‌గా భాధ్యతలు తీసుకున్న షేక్ సజిలా

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** జిఎంసి ఇంచార్జి మేయర్‌గా భాధ్యతలు తీసుకున్న షేక్ సజిలా గుంటూరు నగరపాలక సంస్థ మేయర్‌గా కావటి శివనాగ మనోహర్ నాయుడు ఈ నెల 15న రాజీనామా చేసిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ మేయర్ షేక్ సజిలాను నూతన మేయర్ ఎన్నిక జరిగే వరకు ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు తీసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ జరిగింది. సదరు ఉత్తర్వుల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కార్యాలయంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు, పశ్చిమ ఎంఎల్ఏలు నసీర్ అహ్మద్, గల్లా మాధవిల సమక్షంలో సజిలా ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు తీసుకున్న సజిలా మాట్లాడుతూ గుంటూరు నగరంలో **మిగతా 3వ పేజీలో**




### ఫ్యాన్‌ను వదిలేస్తున్నా...

# మౌనం వీడని జగనన్న..!

ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని బలమైన ఓటు బ్యాంకు సంపాదించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు నానాటికి దిగజారుతోందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఐదేళ్లపాటు అధికారులు ఉండి పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులను, దిగువ స్థాయి కార్యకర్తలను పూర్తిగా విస్మరించడంతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోరంగా ఓడిపోవాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు పార్టీ దుస్థితి ఈ పరిస్థితికి రావటానికి కారణం పార్టీ అధినేత జగన్ పోకడలు కూడా ఒక కారణంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వైకాపా ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేసి కూటమిలో ఉన్న ఏదో ఒక పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇలా వైకాపా నుంచి కూటమి పార్టీలోకి జంపు జిలానీలు రోజు రోజుకి పెరిగిపోతున్నారు. కానీ కొత్త నేతలు పార్టీలోకి రావటం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలువురు వైకాపా నేతలు ఇప్పటికే ఫ్యాన్ పార్టీని వదిలేసి ఎక్కువమంది తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మరికొందరు తెదేపాలో చేరేందుకు తహతహలాడుతున్నారు. నియోజకవర్గ ఇన్చార్జిల పనితీరు మారటం లేదని కొన్నిచోట్ల ద్వితీయ శ్రేణి నాయకులు అలక పూని అధినేతకు ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదు చేసిన నేతలపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇటీవల వినుకొండలో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ తీరు మార్చుకోని స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కి వ్యతిరేకంగా పనిచేస్తున్నాను పలువురు నేతలపై వైకాపా అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. ఇప్పటికే ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, వైకాపాను వదిలి తెదేపా గూటికి కి చేరారు. ఇక చిలకలూరిపేటకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తన పదవికి రాజీనామా చేసి తెదేపాతీర్థం పుచ్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. గుంటూరు నగరంలో ఉన్న పలురు వైకాపా కార్పొరేటర్లు ఆ పార్టీని వదిలి తెదేపాలో చేరారు. దీంతో బలం లేక ఒంటెత్తు పోకడలు పోతున్న వైకాపాకు చెందిన మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు పార్టీకి రాజీనామా చేశారు. వినుకొండ, గురజాల, మాచర్ల, గుంటూరు, మరికొన్ని ప్రాంతాల్లో కొంతమంది వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరారు. మరికొందరు జనసేన గూటికి వెళ్లిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో వైకాపా అధినేత జగన్ వ్యూహం ఏమిటో ఎవరికి అంతుపట్టడం లేదు.....

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు గాయాలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ మండలం తుమ్ములచెరువు సమీపంలో కరాలపాడు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం రోజు రోడ్డు ప్రమాదంలో దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామానికి చెందిన రోశయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు గాయాలు కావడంతో ప్రస్తుతం పిడుగురాళ్ల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. భార్యాభర్తలిద్దరూ గార్లపాడు నుంచి కరాలపాడు పని నిమిత్తం వెళ్తుండగా ఒక కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రోశయ్య కుటుంబ సభ్యులు ప్రస్తుతం పిడుగురాళ్ల పట్టణంలోని గంగమ్మ దేవాలయం ప్రాంతంలో ఆందోళన చేపట్టారు.

## నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు : కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ఉధృతంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టామని, నగర ప్రజలు, వ్యాపార సంస్థలు కూడా వ్యర్ధాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయకుండా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య పనుల కోసం కేటాయించిన కార్మికులు, వాహనాలను కమిషనర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా భవన నిర్మాణ వ్యర్ధాలు, చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్నాయని, అటువంటి వాటిని ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా తొలగిస్తున్నామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో రెగ్యులర్ గా జరిగే పారిశుధ్య పనులకు ఆటంకం లేకుండా రోజువారీ వేతనంపై కార్మికులను, ట్రాక్టర్లు, జెసిబిలను అద్దె ప్రాతిపదికన తీసుకున్నామన్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా శానిటరీ ఇన్స్పెక్టర్లలకు వాహనాలను, కార్మికులను కేటాయించి సమగ్రంగా వార్డ్ పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ వ్యర్ధాలు, డ్రైన్లు, రోడ్ల ఏర్పాటు అనంతరం ఉండే వ్యర్ధాలు, చెట్ల కొమ్మలు వంటి వాటిని పూర్తిగా తొలగించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో షెడ్యూల్ మేరకు జరిగే పనులను డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని, పనులకు ముందు అనంతరం ఫోటోలు, వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్ లు రాంబాబు, ఆయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు ప్రజల ఆశీస్సులు కావాలి

**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్ :** కొన్ని దశాబ్దాలుగా సమాజంలో పేరుకుపోయిన ఆర్థిక అసమానతలను తగ్గించే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వర్ణాంధ్ర 2027 విజన్ పది సూత్రాల అమలులో భాగంగా జీరో ప్రాపర్టీ - పీ4 కార్యక్రమాన్ని 22 వ డివిజన్ శ్రీనివాసరావుతోటలో 70, 71, 72 సచివాలయాల పరిధిలో వార్డ్ సభలను నిర్వహించారు. ఆర్ ఓ రవికిరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిధిగా అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గత ఐదేళ్లలో విధ్వంసమైన వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మోదీ సహకారంతో పునర్నిర్మాణం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు మస్తిష్కం నుంచి పుట్టినదే స్వర్ణాంధ్ర 2047 విజన్ అని కొనియాడారు. ఇందులో ప్రధానమైన లక్ష్యం అట్టడుగు స్థాయి కడు నిరుపేదలను అన్ని విధాలా వృద్ధిలోకి తీసుకురావటమేనన్నారు. ఈ నేపథ్యంలో పేదల్ని గుర్తించేందుకు జరుగుతున్న సర్వేలు పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. బీజేపీ నాయకులు అప్పిశెట్టి రంగా మాట్లాడుతూ కేంద్రం సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గేదెల నాగారంగమణి , నోడల్ ఆఫీసర్ హజారు వెంకటేశ్వరరావు , గేదెల రమేష్, టీడీపీ నాయకులు మస్తాన్ వలి , జనసేన నాయకులు మెహబూబ్ బాషా, రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్ , సచివాలయం అడ్మిన్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరు విష్ణు నగర్ కు చెందిన వెంకటేశ్వర్లు బేల్దార్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో ఒకరోజు పని చేస్తుండగా బిల్డింగ్ పైనుంచి కాలుజారి కింద పడటంతో హాస్పిటల్ చేర్పించారు. దీంతో ఆపరేషన్ చేసిన ఇక పని చేయలేడని వైద్యులు తెలిపారు. దీంతో వెంకటేశ్వర్లు కుటుంబం గత కొంతకాలంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ, మంచానికే పరిమితమై పరిస్థితి దుర్భరంగా మారింది. విషయం తెలుసుకున్న స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్, సెక్రటరీ జొన్నలగడ్డ సుజాత లు పెద్ద మనసుతో వారి కుటుంబానికి రూ. 10 వేల చెక్కును, అలాగే మూడు నెలలకు సరిపడా సరుకులను అందజేశారు. స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్ దంపతులు ఇలాంటి సహాయ కార్యక్రమాలు గత 10 సంవత్సరాల నుండి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాజమోహన్ మాట్లాడుతూ తన చిన్న తనం పేదరికం అనుభవించానని , అందుకే నాకు పేదవారి కష్టాలు ఎలా ఉంటాయో తెలుసునని పేర్కొన్నారు. ఎలాగైనా సమాజంలో తన వంతు సహాయ సహకారాలు అందించాలన్న సదుద్దేశంతో స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ స్థాపించానని ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు ఎన్నో సహాయ సహకారాలు అందించానన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ ట్రస్టుకు దాతలు సహాయ సహకారాలు అందిస్తే ఇంకా ఎక్కువమందికి సహాయం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# మినీ గోకులాల నిర్మాణాలు తక్షణమే పూర్తి చేస్తాం

**డిప్యూటీ సీఎంకు వివరించిన కలెక్టర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన మినీ గోకులాల నిర్మాణ పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, పర్యావరణం ,అటవీ, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియుపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, పర్యావరణం ,అటవీ, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ తో కలిసి పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతిని, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన మినీ గోకులాలు, పంట కుంటల నిర్మాణంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 390 మినీ గోకులాలు మంజూరయ్యాయని, ప్రస్తుతం వీటిలో 284 మినీ గోకులాల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని , మార్చి చివరి నాటికి నూరు శాతం నిర్మాణ పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు సలహాలు , సూచనలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డ్వామా పిడి శంకర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

# బోదవ్యాధి కిట్లు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక తెనాలి పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని బోదవ్యాధి సోకిన వారికి అనారోగ్య నిర్వహణ మరియు వైకల్యం నివారణ కొరకు ప్రభుత్వం ఉచితముగా అందించే ఫైలేరియా కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కొర్రా విజయలక్ష్మి చేతుల మీదుగా 30 మందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలలోని మురుగునీటిలో గ్రుడ్లు పెట్టి వృద్ధి చెందే క్యూలెక్స్ ఆడ దోమల ద్వారా బోదవ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాప్తిచెందుతుందని దోమలు పుట్టకుండా మరియు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలలో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. నందులపేట పట్టణ ఆరోగ్యకేంద్రము వైద్యాధికారిణి డాక్టర్ వేమూల ప్రియాంక మాట్లాడుతూ బోదవ్యాధి లక్షణాలైన గజ్జల్లో, చంకల్లో బిళ్ళలు కట్టి జ్వరం రావడం, కాళ్ళు చేతులు వాపులకు గురై వెదురుపాము వలె ఎర్రటి చారలు, విపరీతమైన నొప్పులు ఉన్నవారు అశ్రద్ధచేయక వైద్యసహాయం పొందాలని సూచించారు. ఇప్పటికే వ్యాధితో బాధపడేవారు ప్రతి 6 నెలలకు ఒకసారి డి.ఇ.సి. మరియు అల్బెన్డ జోల్ మాత్రలు తీసుకోవాలని తెలియజేశారు. స్థానిక సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్ బోద వ్యాధిగ్రస్తులు చేయవలసిన వ్యాయామాలు మరియు స్వయం సంరక్షణ పద్ధతులను ప్రత్యక్షంగా చేసి వివరించారు. తెనాలి పట్టణ ఆరోగ్యకేంద్రాలైన నందులపేటలో 71, గంగానమ్మపేటలో 67, సుల్తానాబాద్ లో 26, పినపాడులో 31, పద్మశాలి పేటలో 69 మొత్తం 282 ఫైలేరియాకిట్లు సంబంధిత వైద్యాధికారులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికార్లు శివ గణేష్, వంగల పున్నారెడ్డి, శ్రీకంఠ ఉమాకాంత్, ఫైలేరియా తిరువీధుల శివరాం ప్రసాద్, ముస్సంగి రత్నాకరరావు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాన్‌ను వదిలేస్తున్నా మౌనం వీడని జగనన్న..!

- ఇన్చార్జిలను వ్యతిరేకిస్తే సస్పెన్షన్ వేటు
- అధినేతా కొత్త నీరు సంగతేంటి?
- కూటమి పార్టీల్లోకి క్యూ కడుతున్న వైకాపా నేతలు
- పార్టీని వదిలేస్తున్న జగన్ సన్నిహితులు
- మార్పు రాని నియోజకవర్గ ఇన్‌చార్జిల తీరు



**గుంటూరు జిల్లా నేటి దిపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో ప్రతిపక్షం వైసీపీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత నేతలు ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. ఏపీలో ప్రతిపక్షం వైసీపీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత నేతలు ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. పదవులను వదులుకుని కూడా అధికార పార్టీలో జంప్ చేసేందుకు ఆరాటపడుతున్నారు. అయితే నేతలు అవుట్ గోయింగే కానీ, ఇన్ కమింగ్ లేకపోవడంతో పార్టీ క్యాడర్ భయపడుతోందనే వాదన వినిపిస్తోంది. వలసల నియంత్రణకు పార్టీ పెద్దలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పార్టీ ఉనికే ప్రమాదం తెస్తోందనే కార్యకర్తలు ఆవేదన చెందుతున్నట్లు చెబుతున్నారు. అయితే పార్టీ నుంచి ఎవరు వెళ్లినా తనకు అభ్యంతరం లేదని, కొత్త నేతలను తయారు చేసుకుంటానని చెబుతున్న అధినేత జగన్ ఆ దిశగా ప్రయత్నించకపోవడం కూడా పార్టీ కేడరును అసంతృప్తికి గురిచేస్తోందని అంటున్నారు. ఏపీలో రాజకీయం తలకిందులుగా మారుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓడిన తర్వాత అధికార కూటమిలోకి వలసలు ఎక్కువయ్యాయి. స్థానిక సంస్థలు సమీపిస్తున్న కొద్దీ ఈ పొలిటికల్ మైగ్రేషన్ మరింత ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. పదవులను కాపాడుకోడానికి కొందరు, రాజకీయ భవిష్యత్తు కోసం మరికొందరు టీడీపీ, జనసేనలో చేరేందుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే నలుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు సమర్పించారు. ఇలా రాజీనామా చేసిన వారిలో మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.క్రిష్ణయ్య టీడీపీ, బీజేపీలో చేరారు. ఇక ఎమ్మెల్సీ పదవులు వదులుకున్నవారిలో మర్రి రాజశేఖర్ కు టీడీపీ లైన్ క్లియర్ చేసింది. జయమంగళం వెంకటరమణ జనసేనలో చేరారు. కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి, పోతుల సునీత చేరిక పెండింగులో ఉంది. పక్క పార్టీ నుంచి ఆఫర్ లేకపోయినా వైసీపీని వదిలేయడానికే నేతలు ప్రాధాన్యమివ్వడం చర్చకు దారితీస్తోంది. ఇక మహిళ కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పార్టీని వీడటంతోపాటు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న పలువురు నేతలు కూడా వైసీపీని వరుసగా వదిలేస్తున్నారు. ఏలూరులో మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని టీడీపీలో చేరడమే కాకుండా, ఏకంగా మున్సిపల్ కార్పొరేషనునే టీడీపీ ఖాతాలో వేశారు. కార్పొరేటర్లు అంతా కట్టకట్టుకుని ఇతర పార్టీల్లోకి వెళ్లిపోవడంతో ఏలూరులో వైసీపీ ఉనికికే ప్రమాదం ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలా ఏలూరు ఒక్కచోటే కాకుండా చాలా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో రాజకీయం తారుమారు అవుతోందని చెబుతున్నారు. అయితే నేతలు వెళ్లినా, నష్టం లేదని కొత్తవారిని తయారు చేసుకుంటామని, ద్వితీయ శ్రేణి నేతలను ప్రోత్సహిస్తామని తొలుత చెప్పిన వైసీపీ అధిష్టానం ఆ దిశగా ప్రయత్నించడం లేదని విమర్శలు ఎదుర్కొంటోంది. పార్టీ నుంచి ఎవరు వెళ్లినా నష్టం లేదని గతంలో మాజీ సీఎం జగన్ ప్రకటించారు. వైసీపీని తానొక్కడినే ప్రారంభించానని, మళ్లీ తానే నిర్మించుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే ఐదేళ్ల అధికారం తర్వాత ఎదురైన ఘోర పరాభావంతో కేడర్ లో ఆ నమ్మకం కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధినేత జగన్ లో నమ్మకం సడలకపోయినా, కేడర్ లో విశ్వాసం పెంచలేకపోతున్నారని అంటున్నారు. దీంతో నేతలు ఎక్కువగా వలసలకు మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు.

అయితే వలస వెళ్లిపోతున్న వారి స్థానంలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయడంపై వైసీపీ అశ్రద్ధ వహిస్తోందనే టాక్ వినిపిస్తోంది. దీనికి కారణం చాలా నియోజకవర్గాల్లో ఇప్పటికీ బలమైన నేతలు ఉండటం వల్ల వలసపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే భావనే వైసీపీ అగ్ర నేతల్లో కనిపిస్తోందని అంటున్నారు. చిలకలూరిపేటలో మర్రి రాజశేఖర్ కు బదులుగా మాజీ మంత్రి విడదల రజిని వంటివారు బలమైన ప్రభావం చూపే అవకాశం ఉందన్న అంచనాతో వైసీపీ నుంచి వలసలను ఆ పార్టీ పెద్దగా పట్టించుకోవడం లేదని అంటున్నారు. అయితే జగ్గయ్యపేటలో సామినేని ఉదయభాను, ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి, పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య వంటివారి స్థానంలో ఆ స్థాయి నేతలు లేరన్న విషయాన్ని కొందరు కార్యకర్తలు ఎత్తిచూపుతున్నారు. పార్టీ ఇలానే నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రానున్న కాలంలో విపత్కర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపాలంటే నేతలు అస్త్ర సన్యాసాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సలహాలిస్తున్నారు. మరి కార్యకర్తల సలహాలను వైసీపీ అధిష్టానం ఎంతవరకు పాటిస్తుందో చూడాల్సివుంది.

# కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అదేవిధంగా పాస్టర్లకు నెలకు 5000 అందించే పథకాన్ని కూడా కొనసాగించడానికి ప్రభుత్వం జీవో విడుదల చేయటం శుభపరిణామం అన్నారు కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయటమే ముఖ్య ఉద్దేశం అన్నారు రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం వరకు రోడ్లు మరమ్మతులు పూర్తి అయ్యాయని అన్నారు గతంలో రోడ్లపై ప్రయాణించాలంటే నరకాన్ని చూసేవారమని ఇప్పుడు ఆ బాధ లేకుండా ప్రభుత్వం అన్ని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేస్తుందని చెప్పారు పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా అగ్రవర్ణ పేదలకు కూడా ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని వెల్లడించారు.

# పల్నాడు రైల్వేమార్గ రవాణాకు మహర్దశ

**ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు చొరవతో మూడు ఆర్వోబీలకు అనుమతి - గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ**

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని రైల్వే మార్గంలో మెరుగైన రవాణా వ్యవస్థ కోసం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడమే నిదర్శనం. పల్నాడు జిల్లాలో మూడు ఆర్వోబీల నిర్మాణాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. తద్వారా పలుచోట్ల ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు ప్రయాణం మరింత సులభంగా మారనుంది. ప్రస్తుతం ఉన్న మూడు లెవల్ క్రాసింగ్ గేట్లు తొలగించి, వాటి స్థానంలో ఆర్వోబీల నిర్మాణం చేపట్టాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు కేంద్రం రైల్వే మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపారు. ఎంపీ ప్రతిపాదనకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలుపుతూ..ఈనెల 19న గెజిట్ ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత గుంటూరు-నడికుడి సెక్షన్ పరిధిలోని సత్తెనపల్లి- అమరావతి మార్గం, పెద్దకూరపాడు మార్కెట్ యార్డు ఎల్.సి నెం.27 వద్ద ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా వెన్నాదేవి-కంకళాలపల్లి మార్గంలోని సత్తెనపల్లి- రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య ఎల్.సి నెం.40 వద్ద మరొకటి. అలాగే దాచేపల్లి- కేసానుపల్లి మార్గంలో ఉన్న తుమ్మలచెరువు - నడికుడి స్టేషన్ల మధ్య ఎల్.సి నెం.81 వద్ద ఆర్వోబీల నిర్మాణం చేపడతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్, సీఎం చంద్రబాబులకు ఎంపీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీల అభ్యున్నతి కోసం స్వయం ఉపాధి పథకాల అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఆవరణలో రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ సబ్సిడీ ఋణాలకు ప్రజల నుండి ఏ విధంగా అర్జీలు తీసుకుని పరిష్కరిస్తున్నారో చూడడానికి ఎస్సీ కార్పొరేషన్ కు రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందన్నారు. ఎస్సీ లకు ఉన్న 27 సంక్షేమ కార్యక్రమాలను పక్కన పెట్టారని , కార్పొరేషన్ నిధులు ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించారన్నారు. 2014 నుండి 2019 వరకు నారా చంద్ర బాబు నాయుడు ప్రభుత్వంలో రూ.45 కోట్ల సంక్షేమ పథకాలకు ఇచ్చారని , 4వేల మందికి ఇన్నోవా కార్లు ఇచ్చారని , యువతకు 2.50 లక్షల మందికి ఉపాధి కల్పించారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, టాయిలెట్లు నిర్మించారన్నారు. 2019 - 2024 మధ్య ఎస్సీ కార్పొరేషన్ ను రాజధాని వలె మూడు ముక్కలు చేశారన్నారు. గుంటూరు , పల్నాడు జిల్లాల్లోని 15 ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ లలోని 295 షాపులకు మరమ్మత్తులు చేయుటకు రూ.121.75 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వీటిని మరమ్మత్తులు చేయకుండానే వదిలి వేసిందన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం మహిళలకు డ్వాక్రా ఋణాలు అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేశారనే విషయం అందరికి తెలిసిందేనన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉన్నతి పథకంలో రూ. 2 కోట్ల 83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. యువత కూటమీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఎప్పుడెప్పుడు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారని , యువత ఆర్ధికంగా ఎదగడానికి ఐదు వేల ఆటోలను కార్పొరేషన్ ద్వారా అందించనున్నామన్నారు. 1982 లోనే మాజీ ముఖమంత్రి నందమూరి తారక రామారావు మాదిగలకు ఆర్థికంగా అభివృద్ధి సంక్షేమాన్ని అందించారని , మాదిగలకు ఎప్పుడు టిడిపి అండగా వున్నారని నిరూపించారన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు కులాల వారికి కూడా అందాలని డా.బి.ఆర్.అంబేద్కర్ కలలు కన్నారన్నారు. 1997 లో అప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ ల ఏ,బి,సి,డి వర్గీకరణ తీసుకువచ్చారన్నారు. 2000 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ కారణంగా మాదిగలకు 24,500 మందికి లబ్ది చేకూరిందని , వర్గీకరణ వద్దని గౌరవ సుప్రీం కోర్టు కు వెళ్ళగా , వర్గీకరణ పార్లమెంట్ పరిధిలో సాధ్యమవుతుందని రాష్ట్ర స్థాయిలో కాదని రద్దు చేయడం జరిగిందన్నారు. 2014 లో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు జి.ఓ పాస్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఎస్సీ లు ఆర్థిక స్వావలంబన కోసం ఇన్నోవా కార్లు , సెల్ ఫోన్ రిపేర్, కార్లు , గ్యాస్ , బ్యాటరీ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్యాస్ , బ్యాటరీ పవర్ స్టేషన్ల ఏర్పాటుకు యూనిట్ కు రూ.25 లక్షలు ఖర్చు అవుతుందని , ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గాలకు స్వయం ఉపాధి పథకాలతో పాటు మహిళల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్‌గా నియమించినందుకు, ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## జిఎంసి ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు తీసుకున్న షేక్ సజిలా

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతులైన పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలతోపాటు అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో చేపడతామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, తనకు మేయర్ గా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ మేయర్ రాజీనామా చేసిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డిప్యూటీ మేయర్ సజిలా మేయర్ గా భాధ్యతలు తీసుకున్నారని, అధికార వర్గం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రెగ్యులర్ మేయర్ ఎన్నికకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 25న గత మేయర్ రాజీనామా ఆమోదం కోసం అత్యవసర సమావేశం జరుగుతుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎఫ్ఎంఎస్ రద్దు ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. గత 4 ఏళ్లల్లో నగరాభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం మేయర్ త్వరలో భాధ్యతలు తీసుకున్న అనంతరం నగర సమగ్రాభివృద్ధి దిశగా ప్రణాళికాబద్దంగా కృషి చేస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే నగరాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. నగర ఇంచార్జి మేయర్ గా మహిళకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో రెగ్యులర్ మేయర్ ఎన్నిక అనంతరం రాష్ట్రంలోనే గుంటూరు నగరపాలక సంస్థ బెస్ట్ నగరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్, ఏపి ఎల్ఐడిసి చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపిటిఐస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంధ్ర, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఇంచార్జి మేయర్ షేక్ సజిలాను అభినందించారు.

## అంగన్‌వాడీని వేధించిన వారిపై చర్యలు తీసుకోండి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి పట్టణం 27వ వార్డులో అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. జ్యోతిపై వేధింపులకు పాల్పడ్డ అధికారులు, పత్రిక విలేకరులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ కార్యదర్శి పెండ్యాల మహేష్ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేధింపులు తట్టుకోలేక ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్,నోడల్ ఆఫీసర్ పై కఠినంగా శిక్షించాలని కోరారు.

## విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలి



**ఈపూరు మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలం లోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు బీపీఈడి ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న కె నాగేంద్ర, ఎం.ప్రేమ్ కుమార్, ఎస్.కె హయీమ్,పి.బాలకృష్ణ లు ఈనెల 18,19 తేదీలలో గుంటూరు సమీపంలోని చౌడవరం గ్రామం నందు ఆర్ వి ఆర్ అండ్ జె సి ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన అంతర్ కళాశాలల సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని,అలాగే మే నెల మొదటి వారంలో నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ నందు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు తమ కళాశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు.అనంతరం విజయం సాధించిన తమ కళాశాల విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మేదరమెట్ల రామసేషగిరిరావు అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్ సిహెచ్ అరవింద్ ఎం దాసు కే వంశీ చైతన్యలు అభినందించారు..

## సజీలకు శుభాకాంక్షలు తెలిపిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ తాత్కాలిక మేయర్ గా పదవి భాద్యతలు స్వీకరించిన సందర్భంగా షేక్ సజీల కి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న మనవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని గుంటూరు నగరపాలక సంస్థలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన ఉపవాస దీక్ష, ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాస దీక్షలను నిష్ఠగా ఆచరిస్తున్న ముస్లిం సోదరులందరికీ మన్నవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి బుధవారం గ్రీవెన్స్.. శుభ పరిణామం

### టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు... ఇన్చార్జ్ ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ తప్పనిసరిగా నిర్వహించి వినతులను స్వీకరించి ఆ తరువాత మధ్యాహ్నం నుంచి పార్టీ క్యాడర్ తో నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించటం శుభ పరిణామమని తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మానుకొండ జాహ్నవి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సమావేశం ముఖ్య ఉద్దేశం వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా సీయం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని రూపొందించారని కొనియాడారు. పార్టీ కార్యకర్తల నుండి ఫిర్యాదుల స్వీకరణ... పార్టీ సంస్థాగత నిర్మాణం... అన్ని విభాగాలలో కార్యక్రమాలు బాగా చేసిన వారిని అభినందించడం వంటివి ప్రతి బుధవారం కొనసాగించాలని సీయం చంద్రబాబు చెప్పటంతో పార్టీ కార్యకర్తలు ఎంతో ఆనందపడుతున్నారని తెలియజేసారు. అలాగా ప్రతి నెల ఇన్చార్జ్ మంత్రులు తమకు కెటాయించిన జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించాలని మొదటి రోజు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి రెండవ రోజు పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కోఆర్డినేటర్లతో కలిసి పార్టీ క్యాడర్ సమావేశం ఏర్పాటు చేయాలని సీయం చంద్రబాబు ఆదేశించారనిఅందుకు పార్టీ కార్యకర్తలు ఎంతో సంతోష పడుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యుటీ సీయం కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబులకు మానుకొండ జాహ్నవి అభినందనలు తెలియజేసారు.

# ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా






**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం మెగా జాబ్ మేళా ఎంపిక జరిగింది. కళాశాల చైర్మన్ చందు రామారావు కార్యదర్శి చందు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా ఎంపికలో 24 కంపెనీలకు చెందిన హాజరై విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి కంపెనీల యొక్క విధి విధానాలను వివరించారు. మెగా జాబ్ మేళాకు. ప్రియదర్శిని కళాశాల విద్యార్థులతో పాటుగా వివిధ ప్రాంతాల్లోని కళాశాల లనుంచి 500కు పైబడి కళాశాల ల కు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ మెగా జాబ్ మేళాలో 256 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. లక్ష్మీనారాయణ, డాక్టర్ రాఘవేంద్ర విష్ణు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కంపెనీ హెచ్ఆర్‌లు పాల్గొన్నారు.

# అల్లాహ్ ఆరాధనతో ఇహ పరాల సాఫల్యం

- రంజాన్ మాసంలో చివరి 10రోజులు ఎంతో మహోన్నతమైనవి
- లైలతుల్ ఖద్ర్ వెయ్యి నెలల కంటే మేలైన రాత్రి
- ఎతెకాఫ్ ఆరాధనతో దైవభీతి
- దాన ధర్మాలతో పాపాల మన్నింపు
- జనాబ్ అబ్దుల్లా జామిఈ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో చివరి పది రోజులు ఎంతో మహోన్నతమైనవని, ఎవరైతే ఈ పది రాత్రులు పరిపూర్ణ ఆరాధన చేస్తారో వారు మహోన్నమైన పుణ్యాలు పొందుతారని జనాబ్ అబ్దుల్లా జామిఈ అన్నారు. మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మస్జిద్ -ఎ- మొహమ్మద్ లో శుక్రవారం జరిగిన జుమా ఖుత్భాకు ఆయన హాజరై ప్రసంగించారు. రంజాన్ మాసం చివరి పది రోజులు ప్రారంభం కాగానే ప్రవక్త (స.అ.సం) అల్లాహ్ ఆరాధనకు నడుం బిగించే వారని, తన కుటుంబ సభ్యులను ఆరాధన కొరకు మేలు కొలిపే వారన్నారు. రంజాన్ మాసం చివరి పది రోజుల్లోని బేసి రాత్రుల్లో (21,23,25,27,29) లైలతుల్ ఖద్ర్ వెతకాలని ప్రవక్త (స.అ.సం) చెప్పారని, ముస్లింలు ఐదు జాగరణలు చేసి లైలతుల్ ఖద్ర్ ను వెతకాల్సి ఉందన్నారు. లైలతుల్ ఖద్ర్ లోనే అల్లాహ్ దివ్య ఖురాన్ గ్రంథాన్ని అవతరింప చేశాడని, లైలతుల్ ఖద్ర్ వేయి నెలల కంటే ఎంతో మేలైనదన్నారు. ఎవరైతే ఆ రాత్రి ఖురాన్ పారాయణం చేస్తారో వారు 23 సంవత్సరాల నాలుగు నెలలు ఖురాన్ పారాయణం చేసినంత పుణ్యం దక్కుతుందన్నారు. లైల తుల్ ఖద్ర్ లో ఎవరైతే పేదవారికి దానం చేస్తారో వారు వేయి నెలలు దానం చేసినంత పుణ్యం పొందుతారన్నారు. రంజాన్ మాసంలోని చివరి పది రోజులు ప్రవక్త (స.అ.సం) ఎతెకాఫ్ ఆరాధన చేసేవారన్నారు. ఎతెకాఫ్ ఆరాధన నెలవంక కనిపించే వరకు మసీదులోనే పాటించాలన్నారు. అల్లాహ్ ఆరాధన కోసం మసీదులో బంధీ కావడమే ఎతెకాఫ్ అని, పది రోజులు ప్రాపంచిక విషయాలకు దూరంగా ఉండి అల్లాహ్ ఆరాధనలో గడపాలన్నారు. ఎతెకాఫ్ ఆరాధన ద్వారా దైవభీతి జనిస్తుందని, దాసునికి అల్లాహ్ తో సంబంధం బలపడుతుందని, దానధర్మాల విలువ తెలుస్తుందన్నారు. రంజాన్ మాసంలో ప్రవక్త (స.అ.సం) విరివిగా దానధర్మాలు చేసే వారని, దానధర్మాల వల్ల సంపద ఎప్పటికీ తగ్గదని, పైగా సంపద రెట్టింపు చేసి ఇవ్వడంతో పాటు గొప్ప ప్రతిఫలం లభిస్తుందన్నారు. దానధర్మాలు అల్లాహ్ శిక్ష నుంచి కాపాడతాయని, పాపాలు చేసే మానవుల పట్ల అల్లాహ్ ఆగ్రహం చల్లబడుతుందన్నారు. పండుగ నమాజ్ కు బయలుదేరే ముందే ఫిత్రాదానం చేయాలన్నారు. ఉపవాస స్థితిలో మన ద్వారా ఏదైనా పాపాలు జరిగి ఉంటే వాటన్నింటినీ మన్నించి పరిపూర్ణమైన పుణ్యానికి అల్లాహ్ భాగస్వాములను చేస్తాడన్నారు.

# నమ్మకానికి అమ్మ వంటిది వసుంధర జ్యువెలర్స్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** కళాత్మక డిజైన్లు, ఖచ్చితమైన క్యారెట్ బంగారం అమ్మకాలకు నమ్మకమైనది వసుంధర జ్యువెలర్స్ అని వసుంధర జ్యువెలర్స్ నిర్వాహకులు లింగం ధనలక్ష్మి పేర్కొన్నారు. గుంటూరు క్యాపిటల్ హెూటల్ నందు వసుంధర జ్యువెలరీ వారి ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా మేనేజ్మెంట్ మీడియాతో మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుంచి ప్రజలందరికీ నమ్మకమైన వసుంధర జ్యువలరీ అని అన్నారు. గుంటూరులో 21,22 రెండు రోజులు, పాటు ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ లో అన్ని రకాలైన బంగారు, ఆభరణాలు, రాజస్థాన్ డైమండ్స్, ఉంగరాలు, హారాలు, బంగారం గాజులు , కాసుల పేరు, నల్లపూసలు, పచ్చల హారం, నడుము వడ్డాణం, మొదలైన బంగార ఆభరణాలు మరెన్నో ఏర్పాటు చేశామని అని అన్నారు. అంతేకాకుండా ఈ ఎగ్జిబిషన్ లో షాపింగ్ చేసినవారికి 22వ తేదీన సాయంత్రం లక్కీ" డ్రా" కూపన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గెలిచిన విజేతలకు ఉంగరము ఉచితంగా ఇస్తామని తెలియజేశారు. గుంటూరు నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాత్మక డిజైన్లు... ఖచ్చితమైన క్యారెట్ బంగారం అమ్మకాలకు నమ్మకమైనది వసుంధర జ్యువెలర్స్ అని వసుంధర జ్యువెలర్స్ నిర్వాహకులు లింగం ధనలక్ష్మి పేర్కొన్నారు. గుంటూరు క్యాపిటల్ హెూటల్ నందు వసుంధర జ్యువెలరీ వారి ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా మేనేజ్మెంట్ మీడియాతో మాట్లాడుతూ.... గత 28 సంవత్సరాల నుంచి ప్రజలందరికీ నమ్మకమైన వసుంధర జ్యువలరీ అని అన్నారు గుంటూరులో 21,22 రెండు రోజులు, పాటు ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ లో అన్ని రకాలైన బంగారు, ఆభరణాలు, రాజస్థాన్ డైమండ్స్, ఉంగరాలు, హారాలు, బంగారం గాజులు , కాసుల పేరు, నల్లపూసలు, పచ్చల హారం, నడుము వడ్డాణం, మొదలైన బంగార ఆభరణాలు మరెన్నో ఏర్పాటు చేశామని అని అన్నారు. అంతేకాకుండా ఈ ఎగ్జిబిషన్ లో షాపింగ్ చేసినవారికి 22వ తేదీన సాయంత్రం లక్కీ" డ్రా" కూపన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గెలిచిన విజేతలకు ఉంగరము ఉచితంగా ఇస్తామని తెలియజేశారు. గుంటూరు నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వసుంధర మేనేజ్మెంట్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం





**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఐదవ రోజు అయిన శుక్రవారం మంగళగిరి పట్టణం 8,9 వార్డుల్లోని కళ్యాణ మండపం రోడ్డు ,తెనాలి రోడ్డు, డాక్టర్ ఆంజనేయ కాలనీ, సాయి నగర్, వీవర్స్ కాలనీ, తాడేపల్లి పట్టణం 5వ వార్డులో అధికారులు, కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశుధ్య, పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. రోడ్లపై చెత్తను ఊ డ్చి శుభ్రం చేశారు. మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దోమల నివారణకై ఫాగింగ్ చేశారు. తడి, పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ యస్. అలీం బాషా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అందరికీ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఎంటీఎంసీని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అంజనా జేమ్స్ డిఈ రాము, ఏఈ అనూష, ఏఈ ప్రవీణ్, సెక్రటరీ యం దివ్యకుమారి, శానిటరి ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావు, వాకా మాధవరావు, భోగి కోటేశ్వరరావు, భాను కిషోర్, అలుగూరి రాజశేఖర్, జొన్నాదుల నాగమల్లేశ్వర రావు, వంగర సదాశివరావు, అనుమోలు శ్రీనివాసరావు, గోసాల రాఘవ,కొండవీటి రామకోటయ్య, వంగర పెద లక్ష్మయ్య,మేకా పుల్లారెడ్డి, ఇట్టా భాస్కర్, ఇట్టా పెంచలయ్య మండవ గోపాలరావు ,తాడిబోయిన భాస్కర్, దొంతిరెడ్డి సాంబి రెడ్డి, గొర్ల వేణు గోపాల్ రెడ్డి, షేక్ సలాం రాజు,మేకా శ్రీధర్ రెడ్డి, దొంతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి మురళి, బెజ్జం రామకృష్ణ ,నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంజి కాలేజీలో విద్యార్ధులకు డ్రగ్స్‌పై అవగాహన







**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** డ్రగ్స్ వద్ద బ్రో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఏ ఎం జి కాలేజ్‌లో పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఉపయోగించడం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కలిగించి డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని వారితో పలికించి డ్రగ్స్‌కి, చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ డ్రగ్స్ అమ్మేవారు, తీసుకునేవారి గురించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని చిలకలూరిపేట పట్టణ సిఐ పి. రమేష్ విద్యార్థులకు తెలియజేసినారు. కార్యక్రమంలో రహంతుల్లా ఎస్సై, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీసీ కార్పొరేషన్ ఇన్చార్జి ఎం మయూరి అధ్యక్షతన ఆదరణ 3 పథకాన్ని గురించి శుక్రవారం నాడు బీసీ సంక్షేమ శాఖ గుంటూరు జిల్లా ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల క్షవరవృత్తి కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో చిక్కుకొని ఉందని నాయీబ్రాహ్మణుల వృత్తిదారులకు ఆధునిక సెలున్స్‌కు తోడ్పాటు అందించాలని నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు వరకు సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ ఇంచార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి వారికి సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేయటమైనది. కు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు బ్యాంకు లింకు లేకుండా మంజూరు చేయాలి అని బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు అర్హులైనటువంటి వారంద రికీ అమలు చేయాలని, దేవాలయాలలో పోలీసు డిపార్టుమెంటులో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే బార్బలపోస్టులను పర్మినెంట్ చేయాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడమైనది. వినతి పత్రం అందజేసిన వారిలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్స్ మున్నంగి శివ శేషగిరిరావు, మద్దిరాల గంగాధర్ ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కార్యదర్శి తిరువల్లూరు హరినాద్ బాబుసాధికార కమిటీ నాయకులు అద్దంకి రవి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రప్రభుత్వం 2025 ఉత్తమ సేవా పథకానికి ఎంపికైన అగ్నిమాపక అధికారి కుమారు శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక అధికారిగా పనిచేస్తున్న కుమారు శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉగాది పురస్కారం - 2025 అయిన ఉత్తమ సేవా పతకం అవార్డు ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో కూడా 2018లో రాష్ట్రప్రభత్వం సేవా పతకం అవార్డును ఆయన అందుకున్నారు. ఇవేకాకుండ ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ల ద్వారా మూడుసార్లు, అవార్డులు అందుకున్నారు. 2024లో పల్నాడు జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వివిధ రకాల భారీ అగ్ని ప్రమాదాలలో పాల్గొన్నందుకు అనేక రకాల రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొని ప్రజలను రక్షించినందుకు 8 సార్లు క్యాష్ అవార్డులు అందుకున్నారు. పోయిన సంవత్సరం ఒకరిని, ఈ సంవత్సరం 9 మందిని కోటప్పకొండ దగ్గర కెనాల్ లో కొట్టుకు పోతున్న వారిని కాపాడటం జరిగిందని, అలగానే గతంలో ముప్పాళ్ళ కాలువలో పడి పోయిన వ్యక్తిని రక్షించట మైనది. గత 38 సంవత్సరాలుగా అగ్ని మాపక శాఖలో సేవలందిస్తున్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ అవార్డు ప్రకటించి నందులకు జిల్లా అగ్నిమాపక అధికారి యస్ శ్రీధర్, జిల్లా అగ్నిమాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అత్యంత కఠినమైన దీక్ష రంజాన్ ఉపవాస దీక్ష

**జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** అత్యంత కఠినమైన దీక్షల రంజాన్ ఉపవాస దీక్ష అన్ని పల్నాడు జిల్లా ఎస్పి కంచి శ్రీనివాసరావు అన్నారు. శు క్రవారం సాయంత్రం పల్నాడు జిల్లా పోలీసు శాఖ ప్రధాన కార్యాలయంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగ అనేది ఏ మతానికి సంబంధించినది అయినా దాని వెనక ఒక సందేశం దాగి ఉంటుంది. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రమదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి బోధిస్తుందని తెలిపారు. పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించినది రంజాన్ మాసంలోనే కావున ఈ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ఫిత్ర మరియు జకాత్ దానధర్మాలు చేస్తుంటారని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) జె.వి. సంతోష్, నరసరావుపేట డిఎస్పి కె. నాగేశ్వరరావు, వెల్ఫేర్ ఆర్.ఐ గోపినాథ్ , జిల్లాలోని ముస్లిం పోలీసు అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం, మండల కేంద్రమైన వెల్దుర్తిలో కొలువుదీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక తిరుణాళ్ల ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు రాబోయే రోజుల్లో మంచి జరగాలని, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకుల జూలకంటి రాఘవరెడ్డి,పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్‌లపై విజిలెన్స్ దాడులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్త దాడుల భాగంగా డ్రగ్స్ శాఖ విజిలెన్స్ సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టణంలోని వివిధ మెడికల్ షాపుల్లో తనిఖీలు పట్టణంలోని బరంపేట లో గల భాగ్య శ్రీ మెడికల్ షాప్ గోడౌన్లో అనుమతులు లేకుండా భారీ స్థాయిలో ఔషధాలు నిర్వహించడంతో విజిలెన్స్ బృందం మందులను సీజ్ చేశారు. నరసరావుపేట రూరల్ సీఐ పీ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దాడుల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్లు మంగమ్మ ,పద్మ ,విజిలెన్స్ ఏ ఈ శివ నారాయణ, ఎఫ్ ఆర్ ఓ సైదులు ,విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు. సదర్ షాప్ లో ఎన్ డి పి ఎస్ కుసంబంధించి గాని , ఫిజీషియన్ శాంపిల్ కానీ సబ్ స్టాండర్డ్ కానీ, స్పూరియస్ డ్రగ్స్ కానీ ఉన్నాయా అని ప్రశ్నించగా అటువంటిదేమీ లేదని విజిలెన్స్ టీం సభ్యులు తెలిపారు .సీజ్ చేసిన మందులు విలువ సుమారు. మేరకు ఉంటుందని విజిలెన్స్ బృందం సభ్యులు తెలిపారు.

## పార్టీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు రొంపిచర్ల మండలంలో పర్యటించారు అనారోగ్య సమస్య వల్ల విశ్రాంతి తీసుకుంటున్న కొనగంచివారి పాలెం గ్రామంలో మాజీ ఎంపీపీ మొండితోక రామారావును మునమాక గ్రామంలో పార్టీ నాయకులు కుంపటి రవి ని నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సత్తెనపల్లి ప్రధాన తపాలా కార్యాలయ శంఖుస్థాపన

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణ తపాలా నూతన భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరగనుందని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్తాపన చేస్తారన్నారు. ఆయనతోపాటు నరసరావుపేట పార్లమంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు, %మీూా% కన్నా లక్ష్మీ నారాయణ, ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే. ప్రకాష్, విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డి. ఎస్ . వి. ఆర్.మూర్తి ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొంటారన్నారు.

## లఘు నాటికను ప్రదర్శించిన విద్యార్థులు




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామంలో పాఠశాల విద్యార్థులు శుక్రవారం లంచ్ ముందు 'చెట్లను కాపాడండి అవి మన జీవితాలను కాపాడతాయి' శీర్షికతో లఘు నాటికను ప్రదర్శించి చెట్ల విలువను తెలియజేశారు. హెచ్ఎం నాగేశ్వరరావు అడవుల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. చిన్ననాటి నుండి మొక్కల పట్ల, చెట్ల యెడల ప్రేమను పెంచుకోవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి మార్చే దిశగా సిబ్బంది కృషి చేయాలి!

**నరసరావుపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి (జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్ ) ఏపీ సి ఎన్ ఎఫ్ ) లో భాగంగా పల్నాడు జిల్లాలో రైతులందరినీ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయంలోకి మార్చే దిశగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అన్నారు. శుక్రవారం నరసరావుపేట రావిపాడు రోడ్డు లోని బృందావనంలో జిల్లా స్థాయి సిబ్బంది సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి సిబ్బందితో గ్రామాల్లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 28 మండలాల్లో గ్రామాల్లో పనిచేస్తున్న సిబ్బంది ప్రతి ఒక్క రైతు చేత (పి ఎం డి ఎస్) విధానాన్ని పాటించే విధంగా చూడాలని, అదేవిధంగా ఖరీఫ్ ముందుగానే గ్రామాల్లో రైతులకు కావలసిన ఇన్పుట్స్ ఘన, ద్రవ, కషాయాలను ముందుగానే ఎన్పీఎం షాపులో ఉండే విధంగా చూడాలని సూచనలు ఇచ్చారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి మాట్లాడుతూ జిల్లాలోని 28 మండలాల్లో 132 గ్రామపంచాయతీలో, 2002 గ్రామ సమైక్య సంఘాలలో, 113 రైతు సేవ కేంద్రాల్లో ఇప్పటివరకు 35,540 మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి మార్చడం జరిగిందన్నారు. 2025-26 సంవత్సరంలో82,619.54 ఎకరాల భూమిని ప్రకృతి వ్యవసాయంలో మార్చేందుకు, (పీఎండిఎస్) వేసేందుకు టార్గెట్ పెట్టుకోవడం జరిగిందని, తెలియపరిచారు. నేషనల్ మిషన్ న్యాచురల్ ఫార్మింగ్పథకం కింద కొత్తగా మొదట విడతగా 56 గ్రామాలు, రెండో విడతగా 64 గ్రామాలను, మొత్తం 120 గ్రామాలను న్యాచురల్ ఫార్మింగ్ క్రింద తీసుకోవటం జరిగిందన్నారు. వేసవికాలంలో ప్రతి రైతు తనకున్న మొత్తం పొలంలో ఈ విత్తనం గుళికల విధానం ఆచరించడం ద్వారా భూమిలో ఉన్నటువంటి తేమ శాతం కార్బన్ శాతం ఆవిరి కాకుండా ఉంటుందని, భూమిలో కర్బన శాతం పెరగటం వలన ప్రధాన పంటకు చీడ పీడల ఉధృత తగ్గి ఒక వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, అన్నారు. అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ ప్రతి గ్రామ సమైక్య సంఘం పరిధిలో షాపు ఉండే విధంగా చూడాలని (పి ఎం డి ఎస్) కిడ్స్ కొరకు అర్హులైన గ్రామ సభ్యులకు లోన్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్ఎఫ్ఏలు లక్ష్మీ, మన్విష, ఉషారాణి, జిల్లా ఎన్ఎఫ్ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం

### సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్



**పెదకాకాని,మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఐ పెదకాకాని మండల సమితి ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంటు పల్లెల్లో మూడు సెంట్లు ఇస్తామని ప్రకటించి 9 నెలలు అవుతున్న ఇంతవరకు పట్టించుకోవడంలేదని వెంటనే నెలరోజుల్లో పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నివేశ స్థలాలు కేటాయించాలని, లేనిపక్షంలో పేద ప్రజల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణకాంత్‌కి అర్జీలు అందజేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి), జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టిన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, పెదకాకాని గ్రామ సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు, వెనిగండ్ల కార్యదర్శి బుల్లా బాబురావు, నంబూరు కార్యదర్శి కూసం నాగిరెడ్డి, రామిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, రెంటాల మోజస్, బాబు,దేవి,ప్రియాంక, అర్జీదారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కు కేరప్ వాగ్దేవి విద్యాసంస్థలు

### డిగ్రీ కళాశాల 12వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట వాగ్దేవి విద్యాసంస్థలు విద్యార్థుల క్రమశిక్షణకు కేరాఫ్ గా ఉన్నాయని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల 12వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక నరసరావుపేట, రావిపాడు రోడ్డు లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల యొక్క 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ కన్నా లక్ష్మి నారాయణ డా%××% చదలవాడ అరవింద బాబు ,డా%××% ఎన్.వి.కృష్ణా రావు (కో ఆర్డినేటర్, యూ.జి ఎగ్జామ్స్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ) విచ్చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ గారు తెలిపారు. శ్రీ కన్నా లక్ష్మి నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నడవడిక, స్నేహాలు, అలవాట్లు ఏర్పరుచుకోవాలని, మనం ఉండే పరిసరాలను బట్టి, స్నేహితులను బట్టి వారి ప్రవర్తన, భవిష్యత్తు ఆధా రపడి ఉంటుందని, ఈ సందర్భంగా స్వామి వివేకానందుని మరియు మహాత్మాగాంధీ వంటి గొప్పవారి జీవిత చరిత్ర~లు చదవడం ద్వారా యువత ఆలోచనా విధాన ంలో మార్పు వస్తుందని, మంచి పౌరులుగా ఎదుగుతారని, వారు తీసుకునే నిర్ణయాన్ని బట్టి విద్యార్థుల దశ మారుతుందని, భవి ష్యత్తులో మంచి లక్ష్యంతో ముందుకు వెళ్లా లనే తన అనుభవాన్ని తెలియజేసారు. విద్యా రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తేజ భరితంగా ప్రసంగించారు. డా ఎన్.వి.కృష్ణా రావు మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని ఆకళింపు చేసుకుని అందులోని పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. ఇక్కడ యాజమాన్యం విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించడం, అలానే వివిధ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని, డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే విద్యతో పాటుగా శిక్షణ ఇవ్వటం ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం హర్షించదగ్గ విషయమని ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ రాయల శ్రీనివాస రావు మాట్లాడుతూ తల్లి దండ్రులే విద్యార్థులకు నిజమైన హీరోలని, గురువులే ప్రత్యక్ష దైవం అని, విద్యార్థి దశలో ఏ విద్యార్థి అయితే సమయం వృధా కాకుండా క్రమశిక్షణతో ఎవరైతే ఉంటారో వారు నిజ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని తల్లి దండ్రులు మీ మీద ఉంచిన నమ్మకా న్నినిలబెట్టుకోవాలని తెలిపారు. తదనంతరం శ్రీ కన్నా లక్ష్మి నారాయణ , డాక్టర్ చదలవాడ అరవింద బాబు , డాక్టర్ ఎన్.వి.కృష్ణా రావు మరియు కళాశాల యాజమాన్యం విద్యలో యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టరు ఫలితాలలో టౌన్ మరియు యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు అలానే క్రీడలలో నేషనల్ మరియు స్టేట్ లెవెల్స్ కు ఎంపికైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం, ప్లేసెమెంట్స్ లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వర రావు, సూదా సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు....

## బోధి పాఠశాలలో యూకేజీ కాన్వొకేషన్ వేడుకలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మండలంలో తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో శుక్రవారం యూకేజీ కాన్వొకేషన్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు ప్రైమరీ విద్యలో అడుగుపెడుతున్న ముఖ్యమైన ఈ ఘట్టం ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగాయి. యూకేజీ విద్యార్థులు అందంగా అలంకరించుకున్న పుస్తకపు క్యాప్‌లు, గౌన్లు ధరించి స్టేజ్ పై నడిచి తమ సర్టిఫికెట్‌లను చైర్మన్ చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని హర్షధ్వానాలతో అభినందించారు. చిన్నారులకు బోధి పాఠశాల చైర్మన్ సునీత రెడ్డి అభినందనలు తెలియజేశారు. బాల విద్య అందించే ప్రాముఖ్యతను వివరిస్తూ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అద్భుత ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. ఈ కాన్వొకేషన్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు. అదే విధంగా కొంత మంది తల్లిదండ్రులు మాట్లాడుతూ.. యూకేజీ కాన్వొకేషన్ అనేది చిన్నారుల విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. దీన్ని జరుపుకోవడం వల్ల పిల్లల్లో కూడా ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, ఇలాంటి అవకాశం పల్నాడు జిల్లాలో మొట్టమొదటి సారి మాకు దక్కడం, అలానే మేనేజమెంట్ ఈ ఆవకాశం ఇచ్చినందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని తలార్లపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా శుక్రవారం దాట్లవారిపాలెం గ్రామంలో నూతనంగా చేతిపంపు కోసం బోర్ వెల్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. తలార్లపల్లిలో నాలుగు చేతిపంపులను ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. వీటితోపాటుగా తలార్లపల్లి గ్రామంలో నివాసాల మధ్య మురుగునీరు నిలువ ఉండకుండా కాలువ పూడిక తీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కుంట కోటి కోటిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల అందరు సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంట కోటిరెడ్డి, బైలడుగు తులశారావు, మాదాల ఎలమంద, దాంట్లవారి పాలెం నాయకులు ఆళ్ల గురవారెడ్డి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా చేరాలి
- పెన్షన్లు సకాలంలో అందించాలి
- జిల్లా ప్రత్యేక అధికారి కన్నబాబు ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు వివిధ శాఖలలో అమలు జరుగుతున్న కార్యక్రమాల పురోగతి, ప్రణాళికలపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పెన్షన్ల పంపిణీని ఎలాంటి రిమార్కులు లేకుండా సమయానికి అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి కన్నబాబు అధికారులకు సూచించారు. ప్రతి మాసం మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బంధీగా అధికారులందరు సమన్వయంతో అమలు చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా హోమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కలిగించి అందుకు మున్సిపల్ అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఇందుకు గాను ఒక ప్రత్యేకమైన డ్రైవ్ ను నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించి హోమ్ కంపోస్టింగ్ ను ప్రోత్సహించాలన్నారు. ఇందువల్ల పరిసరాలు పరిశుభ్రంగా వుండి ప్రజల ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. దీపం పథకం -2 ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్న గ్యాస్ బండ వివరాలను సివిల్ సప్లయిస్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి లబ్దిదారుల ఖాతాలకు జమ చేయబడిన మొత్తాల వివరాలను వివరించడం జరిగింది. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రోడ్లు , డ్రైన్ల వివరాలను డ్వామా పీడీ శంకర్ వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గృహాలు నిర్మించుకునేందుకు ఎస్సీ , బీసీ లకు 50 వేల రూపాయలు , ఎస్టీ లకు 75 వేల రూపాయలు ఆదనపు ఆర్థిక సాయానికి ఉత్తర్వులు జారీ చేసినందున వెంటనే లబ్దిదారులను గుర్తించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. అగ్రికల్చర్ , హార్టి కల్చర్ , మత్స్య శాఖ , పశు సంవర్ధక శాఖ, పరిశ్రమల శాఖలలో చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షిస్తూ వారి శాఖలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా శిక్షణనిచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో , రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు , అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్న దృష్ట్యా అందుకు తగ్గ నైపుణ్యం కలిగిన వారి డిమాండ్ ఎంతో అవసరం వుందన్నారు. జిల్లాలో చేపడుతున్న గుంతల రహిత రోడ్ల నిర్మాణం పురోగతిపై ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీనివాస మూర్తి వివరిస్తూ దాదాపు 98 శాతం పనులు పూర్తి అయ్యాయని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీఆర్ఎస్) ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో , మండల కేంద్రంలో , మున్సిపాలిటీ లలో నిర్వహిస్తూ ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కరించడం జరుగుతున్నదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు నోడల్ అధికారి గంగరాజు ప్రత్యేక అధికారికి వివరించారు. డివిజన్ , జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో పీజీఆర్ఎస్ లో అందిన పిటీషన్ల పరిష్కారంపై ఆడిట్ టీములు ఏర్పాటు చేసి మానిటర్ చేయడం జరుగుతున్నదని వివరించారు. అనంతరం జిల్లాలో చేపట్టవలసిన మరియు జరుగుతున్న మేజర్ ప్రాజెక్ట్ పనులపై సమీక్ష జరిగింది. శంకర్ విలాస్ వద్ద ఆర్ ఓ బి బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి వున్న చిన్నపాటి అవరోధాలను పూర్తి చేసి ఈ మాసాంతం లోపు పరిష్కరించి నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని ఆర్ అండ్ బి ఎస్.ఈ ప్రత్యేక అధికారికి ఈ సందర్భంగా వివరించారు.

తొలుత కలక్టరేట్ చేరుకున్న జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు గారికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్వాగతం పలికి జిల్లా అధికారులతో పరిచయం చేయించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను మరింత ఫోకస్ గా ముందుకు తీసుకువెళ్లాడానికి రాష్ట్ర ప్రభుత్వం వారు సీనియర్ ఆఫీసర్ అయిన కె.కన్నబాబు గారిని గుంటూరు జిల్లాకు నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. జిల్లాలో జరిగే కార్యక్రమాలు , అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లు , మేజర్ ప్రోజెక్ట్ పనులు ఎలా జరుగుతున్నాయో సమీక్షించి ప్రత్యేక అధికారి కన్నబాబు గారు కో ఆర్డినేట్ చేస్తారని జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజా వలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , సీపీఓ శేషశ్రీ, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. విజయలక్ష్మీ, జిల్లా ఉపాధి అధికారి, ఇన్చార్జి ఎస్ కార్పోరేషన్ ఈడీ దుర్గాబాయి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఎన్ హెచ్ పీడీ పార్వతీశం, ఆర్ డబ్లుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి డా. నరిసింహారావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, జిల్లా నైపుణ్యాధికారి సంజీవరావు, ఐసీడీఎస్ పీడీ విజయలక్ష్మీ, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మీ, లీడీ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాజాబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీలక్ష్మీ, మెప్మా పీడీ విజయలక్ష్మీ, మైనింగ్ ఏడీ డి. వెంకట సాయి , ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి నారా దేవాన్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవాన్ష్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు, కార్యకర్తలు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైరన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ దేవాన్ష్ భవిష్యత్తులోఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. ప్రతి ఏటా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా నారా లోకేష్ దంపతులు తిరు మలలో అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శేష్టి, శివాలయం బోర్డు చైర్మన్ (మాజీ) భోగి కోటే శ్వ రరావు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్యం రమేష్ బాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి సభ్యులు బాలకృష్ణ, నాయకులు గోసాల రాఘవ, జంజనం వెంకట సుబ్బారావు, ఊట్ల శ్రీమన్నారాయణ, ఉన్నాం ఝాన్సీ రాణి, యలమంచిలి పద్మజ, వాసా పద్మావతి, సాయినాథం శ్రీనివాసరావు, మర్రి ఏసుబాబు, వాకా మంగారావు, కారంపూడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందు కార్యక్రమంలో

**డా "చింతలపూడి అశోక్ కుమార్**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని 16 వార్డ్ లో పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు షేక్ సుభాని బ్రదర్స్ ఆధ్వర్య ంలో శుక్రవార రోజు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో వై.యస్.ఆర్. సీ.పీ రాష్ట్ర వైద్యుల విభాగంసీ.పి రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి గురజాల నియోజకవర్గం డా"చింతలపూడిఅశోక్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ నెలలో ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారని వారిని కొనియాడారు..

## 10వ తరగతి పరీక్షలకు 27309 విద్యార్థులు హాజరు



**జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక**

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగిన 10వ తరగతి పరీక్షలు 150 కేంద్రాలలో ఏపీఓఎస్ ఎస్ పరీక్షలు 21 కేంద్రాలలో ప్రశాంతంగా జరిగినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27449 విద్యార్థులకుగాను 27309 హాజరైనట్లు, 140 మంది గైరుహాజరైనట్లు, 55 మంది ప్రైవేట్ అభ్యర్థులకుగాను 28 మంది హాజరైనట్లు, 27 మంది గైరుహాజరైనట్లు, ఏపీఓఎస్ ఎస్ (ఎస్ ఎస్ సి) పరీక్షకు 1058 మందికిగాను 823 మంది హాజరైనట్లు, 235 మంది గైరుహాజరైనట్లు, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుకు 07 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ 01 పరీక్ష కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్లు 56 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు, ది.22-3-2025న 04%ూ% సాంస్క్రిట్ పేపర్ ఉదయం 9.30 ని,, నుండి 11.15 ని,, వరకు జురుగునని సి.వి.రేణుక తెలియజేశారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎమ్మార్వో



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ నిత్యం వందలాదిమంది వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తుంటారని, వేసవికాలం కాబట్టి కార్యాలయానికి వచ్చే ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడకుండా ఉండాలని ఆలోచనతో కార్యాలయ సిబ్బంది సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రబాలెంలో నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు యర్రబాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలోని శ్రీనగర్ కాలనీ, స్పెన్సర్స్ సెంటర్ నందు నియోజకవర్గ తెలుగుమహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు, నీలం అంకారావు, ఆకుల పానకాలరావు.పలాగాని ప్రసాద్, తోట సురేష్, ఆకుల అజయ్ బాబు, నాయుడు శ్రీనివాసరావు, ప్రసాదు,మేరిగ మేరీ, బొందలపాటి రాజ్యలక్ష్మి, బుర్రి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవికంగా ఉండండి.. ఆశావాదిగా ముందుకు సాగండి

- ప్రొఫెసర్ కే.మధుమూర్తి
- వాళ్లు మాత్రమే నిలబడతారు : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25
- మొత్తం 45 విభాగాల్లో ప్రారంభమైన జాతీయ స్థాయి పోటీలు
- 15వేల మందికి పైగా హాజరైన విద్యార్థులు
- నేటి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట్ తిపాఠి, యాక్టర్ విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు రాక






**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులందరూ వాస్తవికంగా ఉండి... ఆశావాదులుగా ముందుకు సాగాలని ఏపీఎస్‌సీహెచ్‌ఈ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) చైర్మన్ ప్రొఫెసర్ కే.మధుమూర్తి అన్నారు. స్థానిక గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫణీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ " నిరులోత్సవ్%-%2కే25"ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ కే.మధుమూర్తి మాట్లాడుతూ మన జీవితంలో విజయాన్ని సాధించాలంటే రెండు ముఖ్యమైన లక్షణాలు అవసరమన్నారు. అవి వాస్తవికత మరియు ఆశావాదం. వాస్తవికత మనల్ని ప్రస్తుత పరిస్థితులను స్పష్టంగా అర్థం చేసుకునేలా చేస్తుంది. మన బలాలు, బలహీనతలు, అవకాశాలు, అడ్డంకులను నిజాయితీగా స్వీకరించడమే వాస్తవికతని తెలియజేసారు. అలాగే, ఆశావాదం అంటే ప్రతీ సమస్యలో ఒక పరిష్కారాన్ని చూడగల శక్తి అని, ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి మనల్ని లక్ష్యాల వైపు నడిపిస్తుందన్నారు. వాస్తవికత మరియు ఆశావాదం ఒకే బరువు తూచే రెండు భుజాల వలె ఉంటాయని, వాస్తవికత మనలను నేలపై నిలబెడుతుంటే, ఆశావాదం మనల్ని ఆకాశాన్ని గమ్యంగా చేసుకునేలా ప్రోత్సహిస్తుందన్నారు. కాబట్టి, జీవితం పట్ల నిజాయితీగా ఉండండి, కానీ ఆశను కోల్పోకండి. వాస్తవికంగా ఆలోచించండి, ఆశావాదిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**ఇక్కడే డిసైడ్ చేసుకోండి :** ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నారేడ్ల లావణ్య విద్యార్థులు జీవితంలో ఏమి సాధించాలనేది ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఉన్నప్పుడే డిసైడ్ చేసుకుని, దానికోసం కష్టపడాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నారేడ్ల లావణ్య అన్నారు. ఇదే కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన నేను... ఈ రోజు కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులందరికీ మోటివేషన్‌తో పాటు సెల్ఫ్ డిసిప్లేన్ ఉండాలన్నారు. విద్యార్థులు ఏదైనా పనిలో నూరు శాతం ఎఫర్ట్ పెడితేనే విజయం లభిస్తుందన్నారు.

**వాళ్లు మాత్రమే నిలబడతారు : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

విద్యార్థులు జీవితంలో మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలంటే... కొత్త టెక్నాలజీలను ఎప్పటికప్పుడు నేర్చుకునే వాళ్లు మాత్రమే నిలబడతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. భవిష్యత్ అంతా ఎంటర్‌టైన్‌మెంట్ రంగానిదేనని పేర్కొన్నారు. లైఫ్ స్కిల్స్, టీమ్ స్పిరిట్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ వంటివి క్లాస్‌రూమ్‌తో పాటు ఆటల్లో ఎక్కువగా పాల్గొనే విద్యార్థుల్లో త్వరగా డెవలప్ అవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్సవాల్లో ఎవరైతే ఎక్కువగా పాల్గొంటారో వాళ్లే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మొదట ఉద్యోగాలు సాధిస్తారని వెల్లడించారు. గడిచిన 25 సంవత్సరాలల్లో సమాజంలో సోషల్ చేంజ్ బాగా వచ్చిందన్నారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్ వంటివి జరగాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు. విద్యార్థులు ఓటములను కూడా ఆస్వాదించాలన్నారు. శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట్ తిపాఠి, గౌరవ అతిథిగా యాంకర్, యాక్టర్ విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు రానున్నారు. ఫెస్ట్‌కు సుమారుగా 200 కళాశాలల నుంచి 15 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

**45కి పైగా విభాగాల్లో పోటీలు**

జాతీయ ఉత్సవాల్లో భాగంగా మొత్తం 45కు పైగా అంశాల్లో పోటీలు నిర్వహించారు. డాన్స్, మ్యూజిక్, థియేటర్ షో, ఫ్యాషన్ వార్, టాలెంట్ హంట్, మైమ్, రీలాథాన్, టీజర్ ట్విస్ట్, డూడుల్ వార్, పేయింటింగ్, మాక్ పార్లిమెంట్, పొయెట్రీ స్లామ్, డిబేట్, షార్ట్ స్టోరీ, బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిట్, షాట్‌పుట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్స్, 100 మీటర్ల పరుగు పందెం, మిస్ నిరులోత్సవ్, మిస్టర్ నిరులోత్సవ్, టెక్నికల్ క్విజ్, రాపిడ్ కోడ్, రిసిస్టర్ రష్, ఎలక్ట్రో క్రాస్, డబ స్మాష్, సినీ క్వెస్ట్, విజన్ మాస్టర్... ఇంకా తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

నిరులోత్సవ్-2కే25 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి. సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి. సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్. సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి. సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్. సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు. సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి. సెల్ : 9381968453
పి.లూథర్ — నరసరావుపేట రిపోర్టర్. సెల్ : 7799382078
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్. సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్. సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్. సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్. సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు. సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్. సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్. సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్. సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్. సెల్ : 9849134987
బి.గురవయ్య — వినుకొండ క్రైం రిపోర్టర్. సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్. సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్. సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్. సెల్ : 9912818723
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్. సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్. సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్. సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్. సెల్ : 8309237441
రమేష్ — క్రోసూరు రిపోర్టర్. సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్. సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్. సెల్ : 98489 26300
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్. సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్. సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్. సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్. సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.